రాయలసీమ ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలి
: ఏపీ రైతు సంఘం నిపుణుల హెచ్చరిక

వార్త మెయిన్‌లో



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 23, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ రాత పరీక్షలను నిర్దిష్ట ప్రణాళిక మేరకు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నందు తన ఛాంబర్ లో జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఆర్ఐఓ కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 49 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు ముందస్తుగానే పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలో మొదటి సంవత్సరం 14855 మంది, రెండవ సంవత్సరం 13747 మంది, మొత్తంగా 28602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నారని చెప్పారు. వీరితోపాటు 2156 మంది ఒకేషనల్ విద్యార్థులు కూడా పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి 49 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలని, కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్‌నెట్, జెరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో విద్యార్థులు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్, డిజిటల్ పరికరాలు తీసుకువెళ్లరాదని, పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా అధికారులు చూసుకోవాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి, డిఆర్ఓ మధుసూదన్ రావు, డీఈవో సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు ఎం.ప్రకాష్, ఎన్.అమరేంద్ర కుమార, ఓ.నాగ సురేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య, ఆర్టీసీ, తపాలా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి వారి
బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేయాలి జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు జేఈవో వి. వీరబ్రహ్మం సూచించారు. ఒంటిమిట్టలో జరుగుతున్న ఏర్పాట్లపై తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు.శ్రీ కోదండరామ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 06 -15వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో రాజీలేకుండా ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఏప్రిల్ 11వ తేదీన జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి ముందస్తుగా అనుమతులు తీసుకుని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శ్రీసీతారాముల కల్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలన్నారు. మరింతగా ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టాలన్నారు. త్వరలో కడప జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని టిటిడి ఈవో జె శ్యామల రావు నిర్వహించనున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద టిటిడి విజిలెన్స్ అధికారులు, జిల్లా పోలీసులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రతా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్లు, పార్కింగ్, ట్రాఫిక్ తదితర చర్యలు చేపట్టాలని కోరారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు, కల్యాణ వేదిక వద్ద, ఆలయ సమీపంలో భజన బృందాలచే ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వేసవి నేపథ్యంలో భక్తులు నడిచే మార్గాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంజనీరింగ్, అన్నప్రసాదాలు, అగ్నిమాపక శాఖ, వైద్య, ఆరోగ్యం, భద్రతా, ఎలక్ట్రికల్, ఫ్లవర్, హిందూ ధర్మ ప్రచార పరిషత్, రవాణా, ఐటీ, శ్రీవారి ఆలయం, తదితర శాఖల అధికారులతో జరుగుతున్న ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. కేవలం 45 రోజుల గడువే ఉన్న నేపథ్యంలో ముందస్తుగా చెక్ లిస్ట్ పెట్టుకుని, అందుకు అనుగుణంగా మార్చి నెల చివరి నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఈ సత్యనారాయణ, ఎస్.ఈ (ఎలక్ట్రికల్) వేంకటేశ్వర్లు, ఒంటిమిట్ట ప్రత్యేక అధికారి ప్రశాంతి, డిప్యూటీవో గోవింద రాజన్, అన్నప్రసాద ప్రత్యేక అధికారి జివిఎన్ శాస్త్రి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీ శ్రీరామ్ రఘునాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక పరిపుష్టితో జిల్లా ముందంజలో సాగడం అభినందనీయం
కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టితో పాటు అన్ని ప్రమాణికాలలో వైఎస్ఆర్ జిల్లా ముందంజలో కొనసాగడం అభినందనీయం అని.. కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన ఆకాంక్షిత జిల్లాలో "ఆర్థిక పరిపుష్టి - కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్" అనే అంశంపై బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో.. ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరు కాగా వారితో పాటు కెనరా బ్యాంక్ డిజిఎం ఆర్తి అగర్వాల్, ఎస్.ఎల్.బి.సి. కన్వీనర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం.జి. జయశ్రీ మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం "నీతీ ఆయోగ్" ద్వారా అత్యుత్తమ పురస్కారం బహుకరించడం అభినందనీయం అన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారం వరించగా అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. అందుకోసం సంబందిత అన్ని రకాల ప్రమాణికాలలో అత్యుత్తమ సేవలు, అన్ని రకాల లక్ష్యాలను సాధించడంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన నిర్దిష్ట ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో ఆయా శాఖల జిల్లా అధికారుల కృషి అభినందనీయం అన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్.పి.ఓ., రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి.. వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, వైద్య ఆరోగ్య శాఖలు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ ద్వారా.. వారికి నిర్దేశించిన ప్రమాణికాల ఆధారంగా బ్యాంకుల సహకారంతో జిల్లా ఆర్థిక పరిపుష్టి పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా జేసీ అదితి సింగ్ మాట్లాడారు. ఈ సమావేశంలో నాబార్డ్

ఘనమైనది కడప ఉర్దూ సాహితీ చరిత్ర
వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ

విశాలాంధ్ర-కడప వైవీయూ : భారతీయ సంస్కృతి సాహిత్యాల లో ఉర్దూ భాషకు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రత్యేకించి కడప ఉర్దూ సాహితీ చరిత్ర ఘనమైందని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ అన్నారు. యోగి వేమన యూనివర్సిటీ ఉర్దూ విభాగ అధిపతి ఆచార్య కె.రియాజున్నీసాఆధ్వర్యంలో " కడపలో ఉర్దూ సాహిత్యం" అనే అంశంపై జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. సెమినార్ కు ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ హాజరై మాట్లాడుతూ ఉర్దూ సాహిత్యానికి ప్రాముఖ్యత ఇవ్వాలని ఉర్దూ సాహిత్యంలో కడప సాహిత్యానికి ఘనమైన చరిత్ర ఉందన్నారు. రెండవ భాష ఉర్దూ అమలు చేస్తున్న రాష్ట్రాల్లో యూపీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉన్నాయన్నారు. ఉర్దూ భాష సారాంశంలో ప్రేమ, సోదర భావం, శాంతి సామరస్యం, జాతీయ సమైక్యత ఇమిడి ఉందన్నారు. ఉర్దూ సాహిత్యం గాలిబ్, ఇక్బాల్ లాంటి మహోన్నత కవులను ఆదరించిందని తెలిపారు. సూఫీజాన్ని అమీర్ కుస్రో బోధించారని, వేమన, ఇక్బాల్ భావాలు ఒకటేనని ఉదహరించారు.

ఆర్థిక పరిపుష్టితో జిల్లా ముందంజలో సాగడం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి) ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనమైనది కడప ఉర్దూ సాహితీ చరిత్ర

(మొదటి పేజీ తరువాయి) చింతన ఉందని, సి. నారాయణరెడ్డి గజల్ ప్రక్రియను తెలుగు సాహిత్యానికి పరిచయం చేశారన్నారు. గౌరవ అతిథి వై వి యు హుమానిటీస్ విభాగ డీన్ ఆచార్య కంకణాల గంగయ్య మాట్లాడుతూ సాహిత్యం సామాజిక వాస్తవికతకు అద్దం పట్టాలన్నారు. ప్రస్తుత పరిపాలన విధానాలపై విశ్లేషించారు. మాజీ కులసచివులు ఆచార్య నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఉర్దూ కడప జిల్లా సాహిత్యం గురించి వివరించారు. చెన్నై ఉర్దూ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ సజ్జాద్ హుస్సేన్,గౌరవ అతిథి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉర్దూ విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ ఎ.ఎం.ఫజులుల్లా, కర్నూల్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ సత్తార్ సాహిర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఖాసిం అలీ ఖాన్, ఉర్దూ విభాగ అధిపతి ఆచార్య కె.రియాజున్నీసా శాఖ అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా వైవీయూ ఉర్దూ శాఖ తరఫున అతిథులను సత్కరించారు.

పారిశుద్ధ్యంపై ప్రచారం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో 22 23వ తేదీల యందు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ ఒంటిమిట్ట గ్రామపంచాయతీ యందు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానము మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు దాదాపు 500 గోనెసంచులను గ్రామపంచాయతీ పేరు ముద్రించి ఇంటింటికి ఒక సంచి చొప్పున కే సుజాత సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ అందజేసినారు ఈ కార్యక్రమంలోఆఫీసు సిబ్బంది గ్రీన్అంబాసిడర్లు స్వీపర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొని శానిటేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించారు.

మార్చి 3న బ్రహ్మంగారి ఆలయం వేలం పాటలు

వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చు

ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో భక్తులు సమర్పించుకున్న తలనీలాలు బహిరంగ వేలంపాటకు మార్చి మూడో తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు బహిరంగంగా భక్తుల మధ్య వేలంపాటను నిర్వహిస్తామని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయ పీట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్ర ప్రాంతాల నుండి వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని దర్శించుకునేందుకు భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకొని తలనీలాలను సమర్పించుకున్న వాటిని బహిరంగ వేలం పాట వేయడం జరుగుతుందని వేలం పాటలో పాల్గొనే వారు డీడీలు రూపంగా చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చున్నారు. తలనీలాలకు డిపాజిట్, 25,000,00 లక్షల రూపాయలు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. పోలేరమ్మ గుడి వద్ద అమ్ముకొనే హక్కును వసూలు 1,000,00లక్ష రూపాయలు పోలేరమ్మ గుడి వద్ద కొబ్బరి చిప్పలు వసూలు హక్కుకు 75,000,00, బ్రహ్మంగారి ఆలయ సమీపంలో ఉన్న పార్క్ వద్ద లెట్రిన్లు పరిశుభ్రపరిచే హక్కు కొరకు 75,000,00 మఠంలో లెట్రీన్లు శుభ్రపరచుకున్న హక్కునకు 50,000,00 పాదరక్షకులు భద్రత పరుచుట50,000,00, డార్మెంటు హాల్ లాకర్ టిటిడి వద్ద వసూలు హక్కునకు 50,000,00, టీటీడీ రూముల వద్ద లెట్రీన్లు పరిశుభ్రపరచే హక్కునకు,50,000,00 చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని వెబ్సైట్ ద్వారా డబ్బులు చెల్లించవచ్చున్నారు. ఈపిఆర్ ఓసియు, ఆర్ఈయంఇ, యన్, టి,జి,ఓ,వి,ఇన్, నందు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ హక్కు 1.4.2025 నుండి 31.3.2026 వరకు మహాశివరాత్రి బ్రహ్మంగారి ఆరాధన, బ్రహ్మంగారి జయంతి ఉత్సవాల వరకు హక్కు ఉంటుందని అన్నారు.

పి. పి కుంట వద్ద నివాసముంటున్న

పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర - బద్వేలు : గోపవరం మండలం పి.పి కుంట వద్ద ప్రభుత్వ భూమిలో 365 రోజులు గ గుడిసెలు రేకుల షెడ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న వారికి అక్కడేఇంటి పట్టాలు మంజూరు చేయాలని మౌలికసౌకర్యాలు అయిన మంచినీళ్ళు,రోడ్లు, కరెంటు ఏర్పాటుచేయాలని, కబ్జాయిన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోకుండా మా గుడిసెల జోలికి వస్తే తిరుగుబాటు చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు శనివారం పి. పి కుంట వద్ద జాతీయ రహదారి ప్రక్కన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన అయన మాట్లాడుతూ ఇల్లు లేని గ్రామీణ ప్రాంత నిరుపేదలు 2024 ఫిబ్రవరి 4వ తేదీ న ప్రభుత్వ బంజరు భూమి అయిన 1561 నందు గుడిసెలు వేసుకొనిఉండగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన రివెన్యూఅధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పైపెచ్చు ఈ మధ్యకాలంలో మీరు ఇక్కడఇండ్ల నిర్మాణం చేపట్ట వద్దని ప్రతిరోజు అధికారుల వేధింపులు ఎక్కువ అయినాయి, మండలంలో గోపవరం బేతయపల్లి, మడకలవారిపల్లిలో వందల ఎకరాల భూములు అన్యాక్రంతం అయినాయి రెవిన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న భూములనుండి పి. పి కుంట వరకు ఆక్రమించుకున్న ఒక్క ఎకరం అయిన స్వాధీనంచేసుకున్నారా! చేసుకోక ఇంకా ఖాళీ భూములు ఏమున్నాయని వెతికి సిండికేటురాజకీయ నాయకులకు (వైసీపీ - టిడిపి)కట్టబెట్టాలని చూస్తున్నారని అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అక్రమార్కులపై కేసులు పెట్టి ప్రభుత్వ భూములోహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనిఆయనడిమాండ్ చేశారు. 365రోజులుగా ఉన్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా కూలగొడతామని బెదిరించటం సరైంది కాదని ఈ దీక్షలు ప్రధాన ఉద్దేశం అధికారుల నుండి నిర్దిష్టమైన హామీ ఇచ్చేవరకు కొనసాగిస్తామనిఆయనతెలిపారు ఈ కార్యక్రమంలో భూపోరాట కమిటి కన్వీనర్ పి.వి.రమణ, మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు విజయమ్మ శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురవయ్య, సుబ్బారాయుడు, లక్షుమ్మ కె.పెంచలయ్య లక్ష్మయ్య సుప్రజ రమాదేవి ప్రభాకర్ దీక్షలో కూర్చున్న వారు ..శివ, ఓబులమ్మా బిబి సుధాకర్, షఫీ మరో 20మంది కూర్చున్నారు.

వైభవంగా వీరభద్రుని బ్రహ్మోత్సవాలు



విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో రాయచోటి వీరభద్రాలయం ఒకటి. వీరభద్రుడు భద్రకాళీ సమేతుడై భక్తుల కోర్కెలను తీర్చే స్వామిగా పూజలందుకుంటున్నాడు. రాచవీడు కాలక్రమేణా రాయచోటిగా మారింది. రాయచోటిలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్రుడు భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. 10,11వ శతాబ్దంలో రాజాధిరాజచోళు డు ప్రశాంత వాతావరణం కోసం అప్పటి మాండవ్యనదీ. పరివాహక ప్రాంతంపై ఆయన దృష్టి వెళ్లింది. అప్పట్లో ఈ ప్రాంతం దట్టమైన అటవీ ప్రాంతంగా ఉండేది. సెలయేటి ఇసుక తిన్నెల నదీ పరివాహక ప్రాంతంలో ఒక ఆశ్రమాన్ని నిర్మించుకొన్నారు. రాజు వెంట వచ్చిన మంది మార్బలంతో ఒక ఊరుగా ఏర్పడింది. అనంతరం రాజచోళుడున్న ప్రాంతమే రాచవీడుగారూపొందినట్లు కథనం. శైవభక్తుడైన చోళరాజు మాండవ్యనదీ పరివాహక ప్రాంతంలో వీరభద్రుని ప్రతిమ ప్రతిష్టించాడని తెలుస్తోంది. శివుని అజ్ఞమేరకు దక్షయాగం చేసి అనంతరం భక్తుల రక్షణకు రాచవీడులో కొలువయ్యాడని పురాణాలు చెబుతున్నాయి. చోళుడు ప్రతిష్టించిన ఈ ఆలయం కాకతీయ రాజులచే నిర్మితమైనట్టు, తదుపరి తుళువ వంశపు చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయులుచే 1484లో పునరుద్ధరించినట్టు చరిత్రకారులు పేర్కొన్నారు.దక్షిణకాశిగా ప్రసిద్ధి గాంచిన ఈ క్షేత్రంలో వీరభద్రుడిని పూజిస్తే కష్టాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. కర్నాటక భక్తుల ఇలవేల్పు గా ఆలయాభివృద్ధికి వారి కృషి ప్రశంస నీయం. శివరాత్రి మాసంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భక్తసందోహంతో రాయచోటి పట్టణం కళకళలాడుతుంది. హిందువులేకాక ముస్లింలు సైతం ఆలయానికి విచ్చేస్తారు. ఈ బ్రహ్మోత్సవాలు శివరాత్రితో ముడిపడి మహానైవేద్యంతో ముగుస్తాయి. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. నేటి నుంచి మార్చి 5వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా పట్టణం ఉందా విద్యుత్ దీపాలతో అలంకరణలో చేశారు. ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర- పీలేరు: కెవి. పల్లి మండలంలోని ఏపీ ఆదర్శ పాఠశాల ఆరో తరగతిలో చేరేందుకు ప్రవేశాలకు ఈనెల 25 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రెడ్డి ప్రదీప్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాటలాడుతూ ఓసి బీసీలు 150 రూపాయలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 75 రూపాయలు దరఖాస్తు రుసుము ఆన్లైన్లో చెల్లించాల్సి ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఐదో తరగతి స్థాయిలో తెలుగు ఆంగ్ల మాధ్యమాల్లో నిర్వహించనున్నారని తెలిపారు. ఏప్రిల్ 27న మెరిట్ జాబితా విడుదలవుతుందని ధ్రువపత్రాల పరిశీలన 30న నిర్వహిస్తామని తెలిపారు. మరింత సమాచారానికి పాఠశాల ను సందర్శించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - వేంపల్లి: పోలీసు శాఖ, ఆర్కే ర్యాలీ ఎన్ ఎస్ ఎస్ విభాగం వారు సంయుక్తంగా శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సీఐ ఉలసయ్య, కడప ఫ్యాక్షన్ జోన్ మహిళా ఎస్సై లక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఉపయోగించడం చట్టరీత్యా నేరమని అంతేకాకుండా దానివల్ల శరీరంలో కలిగే దుష్ప్రభావాలను మానసికంగా ఏర్పడే రుగ్మతలను వివరించారు. వాటిని వాడడం వలన ఎదుర్కోవలసిన శిక్షల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కళా జాగృతి బృందం ఇన్చార్జ్ హెడ్ కానిస్టేబుల్ నరసరావు ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను నృత్య, నాటిక మరియు పాట రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమానికి ఆర్కే వ్యాలీ పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్. డీన్ అకాడమీక్స్ డాక్టర్ రమేష్ కైలాష్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ జి వెంకటేష్ , సెక్యూరిటీ ఇన్చార్జ్ శరవన్ కుమార్ గారు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విభాగం ప్రోగ్రాం అధికారి కోనప్ప, పెనుగొండ రవికుమార్, ఆర్కే ర్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనారు.

చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -వేంపల్లి : మధ్యాహ్నం భోజన కార్మికులకు సంబంధించి సోమవారం తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐ టి యు సి మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు చాంద్ భాషా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని, మెనూ ప్రస్తుత రేట్లకి అనుగుణంగా ప్రతి పిల్లవాడికి 30 రూపాయలు పెంచాలని, సబ్సిడీ తో కూడిన గ్యాస్ సిలిండర్ని ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి కార్మికునికి ఐదు లక్షలు బీమా వర్తింప చేయాలని, రిటైర్ అయిన తర్వాత అంగన్వాడికార్మికులకి ఇస్తున్నట్లు మధ్యాహ్న భోజన కార్మికులకు గ్రాట్యూవీటి ఇవ్వాలని, కనీస వేతనం ఇవ్వాలని, తొలగించిన కార్మికులను తిరిగి యదాస్థితిలో వంట ఏజెన్సీ కార్మికులుగా కొనసాగించాలని కూడిన డిమాండ్లతో సోమవారం ఉదయం 10 గంటలకు కడప కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నాకు సన్నద్ధమైప్రతి కార్మిక సోదర సోదరీమణులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

తొలి స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ

-డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర - వేంపల్లి: స్వర్గీయ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం లోనే తొలి స్వాతంత్ర్య సమర యోధుడని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు శనివారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ క్రీస్తు శకం 1857 లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరగ్గా అంతకు 10 సంవత్సరాల ముందే 1847 లోనే నరసింహా రెడ్డి ఆంగ్లేయుల దుష్ట పాలన పై తిరుగుబాటు చేసి వీర మరణం పొందాడన్నారు. 1847 ఫిబ్రవరి 22 వ తేదీన కోయిలకుంట్ల వద్ద జుర్రేటి వాగు ఒడ్డున రెండు వేల మంది ప్రజల సమక్షంలో నరసింహా రెడ్డి ని ఆంగ్లేయులు ఉరి తీసి ఆయన తలను కొయిలకుంట్ల కోట గుమ్మానికి 30 ఏళ్ల పాటు వ్రేలాడదీశారు. దీనిని బట్టి నరసింహా రెడ్డి ఆంగ్లేయుల కు సింహ స్వప్నంగా వుండేవాడని స్పష్టమవుతోంది. ఆయన పోరాట పటిమ,వీరత్వం,పౌరుషం ప్రతి తెలుగు వాడికి,ప్రతి భారతీయునికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు, వినయ్,వేమా రాజా, బద్రి, వెంకటేష్, మహబూబ్ బాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర - కడప: సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని హెల్ప్ సమస్త అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ అన్నారు. శనివారం వల్లూరు మండల కేంద్రంలోని పుష్పగిరి గ్రామంలో కేవస్ రూరల్ మీడియా కళాబృందం వారిచే సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అక్షరాస్యత డిజిటల్ లావాదేవీల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక నేరాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్ప్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈ అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాంకులో డబ్బు దాచుకోవడం సకాలంలో రుణాలు చెల్లించడం సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆర్థిక నేరాలు ఎక్కువ అవుతున్నాయని అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలు జరిగే నా తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి తక్షణమే ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఓటీపీలను వ్యక్తిగత సమాచారం ఇతరులకు తెలియపరచరాదని డిజిటల్ అరెస్ట్ వాట్సాప్ లింకులు చిన్నపిల్లలు గేమ్లు ఆడుట ఇటువంటి అన్ని విషయాలపైన జాగ్రత్త ఉండి సైబర్ నేరాలు అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ కోఆర్డినేటర్ కె ఉదయ్ కుమార్,కళాబృందం ఎం. శ్రీనివాస్ ,ఎం. అశోక్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెత్త పన్ను వసూలు చేయకూడదు: ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి పట్టణంలో ఇక నుండి చెత్త వసూలు చేయకూడదని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. మూడు వేల కోట్లతో పట్టణంలో తాగునీటి సమస్యకు పరిష్కారం చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. శనివారం మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ వరపన మనూజ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా చైర్మన్ వరపన మనోజా రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తుంది. నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరు వేయించాలన్నారు.. శివరాత్రి రంజాన్ పండుగ సందర్భంగా పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని సూచించారు.. వైస్ చైర్మన్ జింక వెంకట చలపతి మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన వారికి షాప్ రూములు ఎలా కేటాయిస్తారు. మున్సిపాలిటీ కి వచ్చే రెవెన్యూకు గండి పడుతుంది.. సొంతంగా నిర్ణయాలు ఎలా తీసుకుంటారని కమిషనర్ను నిలదీశారు.. ఎప్పుడు ఓపెన్ ఆక్షన్ నిర్వహించారో చెప్పాలని డిమాండ్ చేశారు. యాక్షన్ నందు ఎవరెవరు పాల్గొన్నారు ఎంతమంది వచ్చారు అనే వివరాలు చెప్పాలన్నారు.. రిజిస్టర్ను బయటపెట్టాలని పట్టుపట్టారు.. రద్దు చేసుకున్న వారి డిపాజిట్ ఎంత ఉంది.. కొత్తగా తీసుకున్నవారు ఎంత డిపాజిట్ చేశారనే వివరాలు తెలపాలన్నారు. ఆయన అడిగిన ప్రశ్నలకు కమిషనర్ సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. అదేవిధంగా త్వరలో శివరాత్రి రంజాన్ పండుగలు రానున్నాయి.. పండుగలను దృష్టిలో పెట్టుకొని ఆలయాలు మసీదుల వద్ద చెత్తను తొలగించే పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను కోరారు. భక్తులకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు.. అదేవిధంగా విద్యుత్ అంతరం లేకుండా చూడాలన్నారు.. అంతకుముందు ఎమ్మెల్యే షాజహాన్ భాషా మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలకు ప్రతి మూడు రోజులకు ఒకసారి నీళ్లు సరఫరా చేయాలన్నారు. ఈరోజు నుండి చెత్త పన్ను వసూలు చేయకూడదని కమిషనర్ కు సూచించారు. ప్రతిరోజు సాయంత్రం పాగింగ్ కచ్చితంగా చేయాలన్నారు. శానిటేషన్ పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. చికెను మటన్ లను అమ్మే షాపుల యజమానులు గ్లాస్ లోపల పెట్టి అమ్మకాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ నందు దొంగ డాక్యుమెంట్లు పెట్టి ప్లాన్ అప్రూవల్ ఇవ్వాలని అధికారులను బెదిరించడం ఇక సహించబోమన్నారు. ల్యాండ్ ఎక్కడ ఉంది సర్వేనెంబర్ ఉందా లేదా అనే విషయాలను క్లారిటీగా ఉంటేనే అప్రూవల్ ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు.. లేకుంటే వారిపై కేసు నమోదు చేయించాలన్నారు.. కౌన్సిలర్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో నీటి సమస్య, పారిశుద్ధంపై దృష్టి పెట్టాలన్నారు.. అదేవిధంగా మదనపల్లి పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని నియంత్రించాలని కోరారు.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూర్ ఆజాం, కౌన్సిలర్లు ప్రసాద్ బాబు, ఆర్ వి శివారెడ్డి, ఎస్ వి రమణ, పాల్ చంద్రశేఖర్, వసీం అక్రమ్, రామిశెట్టి, శివయ్య, మందపల్లి వెంకటరమణ, మొబీన సలీం, ఎస్ ఏ షబానా కరిముల్లా, గిరిజ సాయి శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గండి క్షేత్ర నిత్య అన్నదానానికి భారీ విరాళం

విశాలాంధ్ర- పులివెందుల: శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థాన గండి క్షేత్రానికి నిత్య అన్నదన్న పథకానికి భక్తుడు భారీ విరాళం ఇచ్చారు. గండి దేవస్థానము నందు ప్రతిరోజు జరుగు నిత్య అన్నదాన పథకమునకు ప్రొద్దుటూరు పట్టణం, వైయస్ఆర్ కడప జిల్లా వాస్తవ్యులు మలిశెట్టి కొండన్న వారి ధర్మపత్ని కీ.శే. ఎం. రామసుబ్బమ్మ గారి జ్ఞాపకార్థం శ్రీ స్వామివారి నిత్య అన్నదానమునకు 50,116 రూపాయలు శనివారం దేవస్థానం నందు విరాళము ఇచ్చారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ చైర్మన్ కావలి కృష్ణ తేజ తెలిపారు. విరాళాలు ప్రకటించిన దాతలను చూసి ఇంకా బత్తుల ముందుకు వచ్చి గండి క్షేత్రానికి అన్నదాన పథకానికి విరాళాలు ఇవ్వాల్సిందిగా ఆయన భక్తులను కోరారు. సదరు కార్యక్రమం నందు ఆలయ కార్యనిర్వహణ అధికారి జె. వెంకట సుబ్బయ్య, ప్రధాన అర్చకులు వర్తి కేసరి స్వామి, ఉపప్రధాన అర్చకులు వర్తి రాజా స్వామి, మాజీ చైర్మన్ కె. వెంకట స్వామి మరియు ప్రత్యేక ఆహ్వానితులు పేర్ల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టుకతో వచ్చే
ఎదుగుదల లోపాలను గుర్తించండి

విశాలాంధ్ర - కడప : పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలను గుర్తించి వాళ్లకు మెరుగైన సేవలు అందించాలని అడ్వకేట్ వడల విక్రమ్ అన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికారి సమస్త అమరావతి వారి ఆదేశాను అనుసారం గా చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప సూచన మేరకు ఎస్ బాబా ఫక్రుద్దీన్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వల్లూరు నందు ఇంటింటికి వెళ్లి 0-18 సంవత్సరాలలోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలను సంబంధించిన సమస్యలను గుర్తించి వాటిని నివారణ కొరకు ఇంటింటా న్యాయ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ విక్రమ్ మాట్లాడుతూ అంగవైకల్యంగా ఉన్న ప్రతి ఒక్కరికి కడపలోని సత్వర చికిత్స కేంద్రం జిల్లా బాల భవిత కేంద్రాలకు చికిత్స నిమిత్తం తీసుకురావాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ సర్వీస్ సుభాష్ ,దరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఫణీంద్ర ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రిటిషర్ల దుష్ట పాలనపై ఎదురించి
తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ

విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో శనివారం ఇందిరమ్మ కాలనీ ధరణి హొటల్ దగ్గర రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం నాయకుడు పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతి సందర్భంగా కలికిరి పట్టణంలోని ధరణి హొటల్ ఆవరణలో ఆయన వర్ధంతి వేడుకలు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి ,వేంపల్లి అబ్దుల్ ఖాదర్ లు మాట్లాడుతూ.. ఉత్తరభారతదేశంలో 1857లో స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంటే, ఆంధ్రప్రాంతంలోని రాయలసీమలో 1847లోనే ఆంగ్ల నిరంకుశ పాలనను ఎదిరించి తృణప్రాయంగా ప్రాణాలర్పించిన వీరసింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. రామిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి వెంకటనాథరెడ్డి ప్రతాపరెడ్డి మాన్యం రాజారెడ్డి హనీఫ్ జనార్దన్ రెడ్డి కంట్రోలర్ వెంకటరమణారెడ్డి పెద్దవంకపల్లి నారాయణరెడ్డి ప్రతాపరెడ్డి కంభం వారి పల్లి రాజారెడ్డి ధరణి హొటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడా రఘునాథరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర ఒంటిమిట్ట: ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్ట మండలం వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షుడిగా టాక్కోలి శివారెడ్డి నియమితులైయిన సందర్భంగా యం.పి, రాజ్యసభ సభ్యులు మేడా. రఘునాథ రెడ్డిలి ని కడప విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగినది ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడాలని తెలిపి అభినందించారు. వీరితో రాష్ట్ర గిద్దంగుల శాఖ మాజీ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి నందలూరు మండలం మాజీ సింగల్ విండో అధ్యక్షులు పాలగిరి సుధాకర్ రెడ్డి , సుండుపల్లి మండలం మాజీ సింగల్ విండో అధ్యక్షులు బలరామరాజు వీరబల్లి మండల వైసీపీ నాయకులు గాలివీటి. వీరనాగిరెడ్డి అన్నమయ్య జిల్లా వైసీపీ పార్టీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా నియమితులైయిన ముకుందపురం. నరేష్ స్వామి , ఐటీ వింగ్ ఎర్రపురెడ్డి పురుషోత్తం రెడ్డి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

సమస్యల పరిష్కారానికై వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ విజయకుమార్‌ని కలిసి సమస్యల పరిష్కారానికై వినతిపత్రం అందించినట్లు ఎర్రగుంట్లకు చెందిన బీజేపీ ఎస్సీ సెల్ నాయకులు ఆర్.నాగరాజు తెలిపారు. పలు సమస్యలను ఆ వినతిపత్రంలో ప్రస్తావించినట్లు నాగరాజు వివరించారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాగరాజు తెలిపారు. చైర్మన్‌ను కలిసిన వారిలో కమలమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నట్లు నాగరాజు తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు ఏకపక్షం - చైర్మన్ కెకె

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపు ఏకపక్షం అని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్, పెదకూరపాడు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కస్తూరి కోటేశ్వరచౌదరి (కెకె) పాత్రికేయులకు తెలిపారు. శనివారం పెదకూరపాడు నియోజకవర్గంలోని ఉంగుటూరు,లేమల్లె, యండ్రాయి గ్రామపంచాయతీలోని పట్టభద్రుల నివాసానికి వెళ్లి కరపత్రాలు అందజేసి ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజేంద్ర ప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రులకు బంగారు భవిష్యత్తు ను అందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారన్నారు. రాజేంద్రప్రసాద్ గెలుపు పట్టభద్రుల అబివృద్ధికి మలుపు అన్నారు.

అవినీతి భూకబ్జాలకు పాల్పడితే చర్యలు

తెలుగుదేశం పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: అవినీతి భూకబ్జాల పాల్పడితే వారిని తెలుగుదేశం ప్రభుత్వంలో శంకరగిరి మాన్యాలకు పంపిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి హెచ్చరించారు స్థానిక హరిత హోటల్ లో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు ఒంటిమిట్ట మండలంలో30 లక్షల రూపాయలు అవినీతి జరగడం శోచనీయమన్నారు గత వైసీపీలో అరాచక ప్రభుత్వ పాలనలో అవినీతి భూకబ్జాలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు ఒంటిమిట్ట మండలంలో ఎంపీపీ లు సర్పంచులు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగంచేస్తే సహించబమని హెచ్చరించారు పదివేల రూపాయలు దుర్వినియోగం జరిగిన ఉపేక్షించమన్నారు ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో ఒక ఇంచార్జ్ ఎంపీడీవో ఒక సీనియర్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడితే ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు ఎంపీడీవో కార్యాలయం జరిగిన అవినీతి పాత్రికేయులు సాహసోపేతంగా బహిర్గతం చేశారన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రు లోకేష్ రాష్ట్రంలో అవినీతి రహిత పాలనందిస్తున్నారు వైసిపి గానీ తెలుగుదేశం పార్టీ లోగాని అవినీతి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు గత వైసిపి ప్రభుత్వం అరాచక అవినీతి పాలకులపై ప్రజలు అసంతృప్తివ్యక్తం చేసి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు రాజంపేట నియోజకవర్గంలో ఎక్కడ జరిగిన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘురాం రెడ్డి దిలీప్ కుమార్ దత్తాత్రేయ వెంకటేశు మౌలాలి హరి ఒంటిమిట్ట చెరువు సాగునీటి సంఘం చైర్మన్ పాటూరు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్లో

ఆరో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లెలోని ఏపీ మోడల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈనెల 25వ తేదీ నుంచి మార్చి 30 వరకు దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. దరఖాస్తు ఫీజు ఎస్సీ ఎస్టీలకు 75 ఓసి, బీసీ ఓబీసీలకు 150 రూపాయలు ఆన్లైన్లో చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో అందజేయాలన్నారు.ఏప్రిల్ 20వ తేదీన రాత పరీక్ష ఉంటుందని మెరిట్ ప్రకారం పాఠశాలలో చేర్చుకుంటారని ఆయన తెలియజేశారు. విద్యార్థులు 5వ తరగతి చదువుతున్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం: ఆర్డీవో

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ప్రభుత్వం చేపడుతున్న రీసర్వేతో భూ సమస్యలు తొలగి భూ యజమానులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మండలంలోని దీన్నే పాడు గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రైవేటు భూములతో పాటు గ్రామ సరిహద్దులు, నీటి వనరులు గల భూములు పోరంబోకు భూములను కొలతలు వేసి ఖచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేస్తారన్నారు. తద్వారా రైతులకు, భూ యజమానులకు శాశ్వత మేలు జరుగుతుందన్నారు. రైతుల సమక్షంలోనే భూమి కొలతలు కొలిచి హద్దులు నిర్ణయిస్తారన్నారు. సర్వే బృందం భూ యజమానులతో పాటు చుట్టుపక్కల భూమి యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నదీ, లేనిదీ రైతులను అడిగి ఆరా తీశారు. రీ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులకు అడగ్గా సర్వే సక్రమంగా జరుగుతుందని రైతులు సమాధానం చెప్పడంతో ఆర్డీవో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు జరిగిన రీ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ భూముల పరిరక్షణ అందరి బాధ్యత అని ఆక్రమణలకు గురికాకుండా కఠినంగా వ్యవహరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి హరి ప్రసాద్, డిప్యూటీ తశీల్దార్ రెడ్డెన్న,మండల సర్వేయర్ మదన్మోహన్ రెడ్డి, సాంబ శివరెడ్డి, వీఆర్ఏ షేక్ ఇమ్రాన్ భాష రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి: జెడిఎ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో వ్యవసాయ శాఖ ద్వారా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్ తెలిపారు. శనివారం మండలంలోని బి ఎర్రగుడి కోనంపేట చిన్నపాడు గ్రామాల్లో నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రనాయక్ మాట్లాడుతూ వెబ్ ల్యాండ్‌లో పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవ కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానశాఖ సహాయకులను ఆధార్ కార్డుతో అనుసంధానమైన మొబైల్ నెంబర్, పట్టాదారు పాసుపుస్తకంతో సంప్రదించి రైతు విశిష్ట సంఖ్యను పొందవచ్చునని తెలిపారు. రైతు విశిష్ట సంఖ్య ద్వారా వ్యవసాయ సేవలు సులభతరం చేసి పారదర్శకంగా రైతులకు అందించేందుకు సహాయపడుతుందని అన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, వ్యవసాయ యాత్రాలు, పంట రుణాలపై వడ్డీ రాయితీ సూక్ష్మ సేద్యంపై రాయితీ విత్తనాలు, సూక్ష్మ పోషకాలు పంటల బీమా పొంద డానికి తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఏవో రమేష్ బాబు ఏఈఓ అనూష ఉద్యాన సహాయకులు పవన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా లక్ష్మీ ప్రసన్న

విశాలాంధ్ర- పులివెందుల: వైఎస ్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా వై లక్ష్మీప్రసన్నను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రకటనలో వెలువడింది. పులివెందుల మున్సిపాలిటీ26వార్డ్ కౌన్సిలర్ గా ఉన్న వై లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ పార్టీకి చేసిన కృషికి గుర్తించి పార్టీ అధిష్టానం నన్ను ఎంపిక చేసిందన్నారు. నా ఈ పదవికి సహకరించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి వైయస్ భాస్కర్ రెడ్డికి,వైయస్ మదన్ మోహన్ రెడ్డికి,వైయస్ మనోహర్ రెడ్డి కి దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డిల అందరి సహకారం ఎంతో ఉందన్నారు. అధిష్టానము, వైఎస్ఆర్సిపి పార్టీ ఎంతో నమ్మకంతో నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ బలోపేతానికి పార్టీ జాయింట్ సెక్రెటరీగా కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

విశాలాంధ్ర -కడప : రాష్ట్రీయ కిషోర్ బాలికల సంరక్షణ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించినట్లు బాలిక సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవిబాబు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నందు రక్తహీనత నివారించడానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నందు విద్యార్థులకు ప్రతినెల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి సరైన సలహాలు సూచనలు అందజేయాలని వివరించడం జరిగినది.

నేడు అంబకపల్లెలో ఆవుల స్వామి తిరుణాల

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం అంబక పల్లె గ్రామములో ఆదివారం ఆవుల స్వామి తిరుణాల నిర్వహించేందుకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినానికి ముందుగా వచ్చే ఆదివారం రోజున ఆవుల స్వామి తిరుణాల నిర్వహించడం ఆనవాయితీ. ఇక్కడ వెలసిన ఆవుల స్వామిని మహిమాన్వితుడుగా, ఆరాధ్య దైవంగా భక్తులు భావిస్తారు. ప్రాచీన కాలం నుంచి ఆవుల స్వామి తిరుణాల నిర్వహిస్తూ వస్తున్నారు. పూర్వము అంబక పల్లె గ్రామంలో మారెమ్మ మారెప్ప దంపతులకు ఆవుల స్వామి మూడో సంతానం. ఆవుల స్వామి చిన్నతనముల నుంచి దిగంబరంగా తిరిగేవారు. పాఠశాలకు కూడా దిగంబరంగా వెళ్లేవారు. ఇది గమనించిన తల్లి మారెమ్మ ఒకసారి ఆవులు స్వామిని పిలిచి ఇలా దిగంబరంగా తిరుగువద్దు దుస్తులు వేసుకో అని హితోపదేశం చేశారు. ఇందుకు స్పందించిన ఆవుల స్వామి తనకు ఒక దుప్పటి ఇస్తే కప్పుకుని తిరుగుతాను అని ఆవుల స్వామి అంగీకరించారు. ఆ తర్వాత కొన్నాళ్లకు బడి మాన్పించి ఆవులను కాసేపని అప్పగించారు. ప్రతిరోజు అడవికి వెళ్లి ఆవులను మేపుకొని తిరిగి ఇంటికి వచ్చేవారు. ఈ నేపథ్యంలో ఒకసారి ఆవులను తీసుకుని స్వామి వారు అడవికి వెళ్లారు. అక్కడ మూగజీవాల కాపరులు కుంటలో నీరు లేకుండా చేశారు. కుంటలో లేకపోవడంతో ఆవులు దప్పిక పడుతున్నట్లు ఆవుల స్వామి గ్రహించారు. ఎవరో కావాలనే ఇలా నీరు లేకుండా చేశారని ఆవుల స్వామి భావించారు. ఆ తర్వాత మహిమతో నీరు తెప్పించారు. ఆ నీటితో ఆవులు కూడా దప్పిక తీర్చుకున్నాయి. ఇది గమనించిన మూగజీవాల కాపరులు ఆశ్చర్యపోయారు. ఇంటికి వచ్చిన గొర్రెల కాపరులు ఆవుల స్వామి మహిమను గ్రామస్తులందరికీ వివరించారు. అనంతరం ఆవుల స్వామి మహిమాన్వితుడిగా మారిపోయారు. ఇక్కడికి వచ్చే భక్తులు చమురును ప్రసాదంగా భావిస్తారు. ఆవుల స్వామి కూడా ఒంటినిండా చమరుతో తిరిగేవారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇక్కడికి వచ్చే భక్తులకు చమురును అందజేస్తారు. ఈ చమురును రాసుకుంటే ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు నయమవుతాయని భక్తులు భావిస్తారు. ఇప్పటికీ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు చమురును ప్రసాదంగా తీసుకెళ్తారు. విషపురుగులకు విరుగుడుగా ఇక్కడ కలికం వేస్తారు. పాము తేలు మరేదైనా విషపురుగు కుట్టిన వారు ఇక్కడికి వచ్చి కలికం వేయించుకుంటారు. ఇలా కలికం వేయించుకున్న వారి ఆరోగ్యం కూడా కుదుట పడిందని గ్రామస్తులు చెబుతున్నారు. కలికం కళ్ళలో వేయడం వల్ల తల భాగంలోని మెదడు నుంచి నీరు బయటకు వస్తుంది. ఇది శాస్త్రీయంగా కూడా మంచి పద్ధతని వైద్యులు కూడా చెబుతున్నారు. నాటి నుంచి నేటి వరకు విషపురుగుల బారిన పడిన వారందరూ ఇక్కడికి వచ్చి కలికం వేయించుకోవడం విశేషం. ఎంతో కాలం నుంచి భక్తుల నీరాజనాలు అందుకుంటున్న ఆవుల స్వామి వారిని దర్శిద్దాం.. తిరుణాలను తిలకిద్దాం.. అంతా మంచి జరగాలని ఆశిద్దాం.

దేవాదాయ భూములపై విచారణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి కలమల్ల గ్రామంలోని శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయ భూములకు సంబంధించి గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శనివారం జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు ఆలయ భూముల వ్యవహారంపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్ శోభన్‌బాబుతో పాటు సర్వే అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభ చాటుకోవడానికి

సైన్స్ ఫెయిర్‌లు ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ :కడప నగరంలోని రవీంద్ర నగర్ లో ఉన్న అస్సాలిహాత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సైన్స్ ఆఫీసర్ వి ఎబెంజర్ ఇమ్మానుయేల్, కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎఫ్ ఎం ముక్తార్ అహ్మద్, శ్రీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సి ఓబుల రెడ్డి, డిపిసి కన్వీనర్ బాబు భాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు చదువుతో పాటు మేధో శక్తి పెంచుకోవడానికి సైన్స్ ఫెయిర్లు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అబ్బుర పరిచే విధంగా సైన్స్ ఫెయిర్ లో తమ ప్రతిభతో విద్యార్థులు తయారు చేసి వాటి గురించి అవగాహన పరచడం ప్రశంసనీయమన్నారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పలు పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొని తిలకించి ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ మునీర్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అండర్ డ్రైనేజీ పనులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మీనృసింహ కళ్యాణ్ మండపం ఏరియాలో కూటమి నాయకులు పోతురాజు నవీన్ కుమార్, నార్జల హేమరాజ్, పోతురాజు సుమంత్ కుమార్ అధ్వర్యంలో అండర్ డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గత వైసిపి ప్రభుత్వం నిలిపేసిన అండర్ డ్రైనేజీ పనులను కూటమి ప్రభుత్వం మొదలు పెట్టిందని కూటమి నాయకులు హెమ్ రాజ్ తెలిపారు. 15 ఆర్థిక ఫైనాన్స్ నిదులు సమకూరే కొద్ది దశల వారీగా అండర్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామన్నారు.అండర్ డ్రైనేజీ ద్వారా మురికినీటిని,వర్షంనీటిని ఎర్రచందనం తోటలో నుండి గుంజన ఎటిలో వదిలేస్తామన్నారు. ఎర్రచందనం తోట నుండి అండర్ డ్రైనేజీ పనులు చేపట్టే స్థలాన్ని గతంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు,సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియా దేవి, రాజంపేట ఫారెస్ట్ డిఎఫ్ఓ జగన్నాధ్ సింగ్ అందరూ సమన్వయంతో కలిసి పరిశీలించారు.అదే స్థలం ద్వారా అండర్ డ్రైనేజీ పనులు చేపడతామన్నారు.

44 వ డివిజన్‌లో అన్నప్రసాదం

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ :కడప నగరంలోని 44వ డివిజన్ బాలాజీ నగర్-2 నందు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ నవగ్రహ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం నందు 44వ డివిజన్ టీడీపీ ఇంచార్జి ఖాజా పీర్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది. ఈ సందర్భంగా ఖాజాపీర్ మాట్లాడుతూ కడప చరిత్రలో కుల మతాలకు అతీతంగా ప్రతి పండుగలు అందరం కలిసి మెలిసి చేసుకునే ఆనవాయితీ ఉందన్నారు. అదే క్రమంలో నా డివిజన్ లో ఏర్పాటుచేసిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో నా వంతు కార్యక్రమం గా భక్తులకు అన్న ప్రసాదం అందిస్తున్నానని తెలిపారు. నాకు ఈ అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు శ్రీకాంత్, శివ రెడ్డి, రాజేష్, విష్ణు, టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రథమ స్వాతంత్ర్య యోధుడు 'ఉయ్యాలవాడ'నరసింహారెడ్డి

వర్ధంతి సభలో ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రథమ స్వాతంత్ర్య యోధుడని, ఆయన తిరుగుబాటు జాతీయోద్యమానికి ఎంతో ప్రేరణ ఇచ్చిందని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. రేనాటి సూర్యచంద్రుల విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఉయ్యాలవాడ 178వ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ దోపిడీ, ఆధిపత్యాలను ఎదిరించిన సాహసి అని కొనియాడారు. పరాయి పాలనలో ఎన్నో బాధలు అనుభవించిన రైతులు, బంట్రోతులు, గిరిజనులు ఆయన తిరుగుబాటులో పాలుపంచుకున్నారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగం మరువలేనిదని, రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. అధ్యక్షత వహించిన మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్.హరీంద్రనాథ్ మాట్లాడుతూ నేటి తరానికి స్ఫూర్తినిచ్చేందుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ప్రథమ స్వాతంత్ర్య యోధుడైన నరసింహారెడ్డి జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. నంద్యాలకు చెందిన సీనియర్ జర్నలిస్టు కాశీపురం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ కంటే అరశతాబ్దం ముందే ఈస్ట్ ఇండియా కంపెనీతో పోరాడి ఉరికంభం ఎక్కిన వీరపాండ్య కట్టబొమ్మన్‌ను ప్రథమ స్వాతంత్ర్య యోధుడిగా గుర్తించాలనే వాదన ఉందన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో ఏర్పడలేదన్నారు. కనుక తమిళనాడు పాలేగార్లది ప్రతిఘటన పోరాటం కిందికి వస్తుందన్నారు. ఉయ్యాలవాడ తిరుగుబాటు కాలానికి పాలేగార్ల వ్యవస్థ లేదని, దేశమంతా కంపెనీ ఆధీనంలో ఉందన్నారు. ఆ సమయంలో 5000 మంది సైన్యంతో నరసింహారెడ్డి తిరుగుబాటు చేశారన్నారు. అంటే ప్రభుత్వంపై చేసిన మొట్టమొదటి తిరుగుబాటు ఇదే అవుతుంది గనుక నరసింహారెడ్డిని ప్రథమ స్వాతంత్ర్య యోధునిగా గుర్తించాలన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నరసింహారెడ్డి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చడంతోపాటు ఆయన వర్ధంతి, జయంతిలను ప్రభుత్వం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో రూపనగుడి గ్రామానికి చెందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వారసుడు కర్నాటి మహేంద్రనాథ్‌రెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ దేవగుడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఏపీ నీటి సంఘం నాయకులు ఎల్వీ భాస్కర్‌రెడ్డి, హిమబిందు, రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగిరెడ్డి, లెక్కల కొండారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, నంద్యాలకు చెందిన సీనియర్‌పాత్రికేయులు జనార్దన్‌రెడ్డి, వివిధ సంఘాలనాయకులు పాల్గొన్నారు.

పి4 సర్వేను సద్వినియోగంచేసుకోవాలి: కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వేను (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్) కమలాపురం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ కోరారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు యథావిధిగా అమలులో ఉంటాయని ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన వివరించారు. నిరుపేదలైన ప్రజలకు సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక, మౌలిక సదుపాయాలు కల్పించుటయే పి4 సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మార్చి 2 వరకు ఈ సర్వే కొనసాగుతుందని సర్వే కోసం ఇళ్ల వద్దకు వచ్చే సచివాలయ ఉద్యోగులకు సహకరించి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

మౌలానా అబుల్ కలాం జీవితం ఆదర్శం

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ :భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ నేటి యువతకు ఆదర్శమని యువత అబుల్ కలాం ఆజాద్ అడుగుజాడల్లో ప్రయాణించాలని నగరపాలక ఉర్దూ మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ లక్ష్మి అన్నారు,రాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నగరపాలక సంస్థ ఉర్దూ మెయిన్ పాఠశాల నందు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర అనంతరం తన మేధావి తనంతో ఈరోజు వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా పిలవబడుతున్న ఐఐటీలు ఆరోజే అబ్దుల్ కలాం ఆజాద్ బీజం వేశారని అలాంటి మహనుభావులను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని అన్నారుఈ కార్యక్రమంలో రాయల్ రషీద్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

మరకత లింగ శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కడప: రామాపురం మండలం, కసిరెడ్డిగారిపల్లె గ్రామం, పాత మేదరపల్లె లో నూతనంగా ప్రతిష్ట నిర్వహించిన బ్రహ్మసూత్ర మరకత లింగం శివాలయంలో నియోజక వర్గ టీడీపీ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, శనివారం రామాపురం పర్యటనలో భాగంగా గ్రామస్థుల ఆహ్వానము మేరకు ఆయన ఎంతో విశిష్టత కలిగిన శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగం శివాలయంను సందర్శించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతనమైన శివాలయంను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ ఆలయ కమిటి సభ్యులు టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి కొరత రాకుండా చర్యలు:ఎంపిపి

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని 19 పంచాయతీ లలోని గ్రామాలలో త్రాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి సంబంధించిన అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం ఎంపిపి అధ్యక్షుతన సర్వసభ్య సమావేశం మండలంలోని ఎంపిడిఓ సభభవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు వుంటాయని హెచ్చరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, పంచాయతీరాజ్, విద్య, వైద్య ,నీటిపారుదల, విద్యుత్ శక్తి, రెవిన్యూ, పి4 సర్వే ,గ్రామాల్లో పారిశుద్ధ్యం తదితరవిషయంలో అధికారులు సమన్వయంతో పని చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ రామచంద్రారెడ్డి, వద్దిరాల ఎంపిటిసి అల్లే శారదమ్మ,ఎంపీటీసీలు, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు మరియు నాయకులు చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అల్లే చిన్ని చెన్నారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈగా శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర -కడప: రామాపురం మండలం విద్యుత్ శాఖ ఏఈ గా శ్రీనివాసులు రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. రాయచోటి రూరల్ మండలంలో విద్యుత్ శాఖలో ఏఈగా పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డి రామాపురం మండలం ఇన్చార్జి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న వరప్రసాద్ రెడ్డి ప్రమోషన్ పై బదిలీ అయ్యారు. దీంతో రాయచోటిలో పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డిని ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా రామాపురం సబ్ స్టేషన్ లో నూతనంగా వచ్చిన శ్రీనివాసరెడ్డికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఏఈ వరప్రసాద్ రెడ్డి.సబ్ స్టేషన్ ఇన్చార్జ్ రవి కుమార్ రెడ్డి.లైన్మెన్లు ఈశ్వర్ రెడ్డి.ఆలీ. జీ.వి రమణ.తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సమస్యల కోసం ఫోన్ చేస్తే స్పందించరా

అధికారులపై వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ఫైర్

విశాలాంధ్ర-మదనపల్లె: ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం సమస్యలపై ఫోన్ చేస్తే అధికారులు స్పందించకపోవడంపై మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి , కౌన్సిలర్లు కమిషనర్ ప్రమీల, కార్యాలయ సిబ్బందిపై ఫైరయ్యారు.. కౌన్సిల్ సమావేశం నందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.. అవినీతి పాల్పడుతున్న అధికారులను ఏసీబీకి పట్టిస్తామంటూ హెచ్చరించారు.. ప్రజల సమస్యలపై స్పందించిన అధికారుల అంతు చూస్తామని హెచ్చరించారు.. కమిషనర్ ప్రమీల మేనేజర్ మనోహర్ లు వైస్ చైర్మన్ కౌన్సిలర్లను బతిమిలాడగా వారు నిరసన కార్యక్రమాన్ని విరమించారు.. సచివాలయ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది స్పందించే విధంగా మందలిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూర్ ఆజాం, కౌన్సిలర్లు ప్రసాద్ బాబు, ఆర్ వి శివారెడ్డి, ఎస్ వి రమణ, పాల్ చంద్రశేఖర్, వసీం అక్రమ్, రామిశెట్టి, శివయ్య, మందపల్లి వెంకటరమణ, మొబీన సలీం, ఎస్ ఏ షబానా కరిముల్లా, గిరిజ సాయి శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగను కలిసిన ఎంఆర్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర -కలికిరి: కలికిరి మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద గురు ప్రసాద్, తిమ్మారెడ్డి మాదిగ పల్లి మంద ,ఆంజనేయులు శనివారం అనంతపురం జిల్లాలో జరిగిన ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పీ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశానికి హాజరైన పద్మశ్రీ గ్రహీత ,మరియు ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ,మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు వారు తెలిపారు.

అన్నదానంతో పేదల ఆకలి తీరుస్తున్న చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, అన్నార్తుల అన్నదాతగా పేరొందిన చల్లా రాజగోపాల్ అన్నదానముతో పేదల ఆకలి తీరుస్తూ తన వంతు కర్తవ్యంగా భావిస్తూ ముందుకు సాగుతున్నారు. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజు అన్న ప్రసాద కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేరుస్తూ కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమంతో పాటు, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా, పేద మహిళలకు ఉచిత వివాహాల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సామాజిక సేవలో పాలు పంచుకుంటున్నామని అన్నారు. నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఈ రామసుబ్బయ్య, చల్లా రవి, రామయ్య గౌడ్, సీతంపల్లె రమణ, రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు అందజేసిన నల్లారి బ్రదర్స్

విశాలాంధ్ర- పీలేరు : పీలేరులో విద్యార్థులకు కిట్లును నల్లారి బ్రదర్స్ నల్లారి రియాజ్, నల్లారి ఫైరోజ్ లు అందజేశారు.పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ఉర్దూ జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్, పెన్ను, పెన్సిల్, పేపర్ నల్లారి రియాజ్ ఫైరోజ్ పలువురు ముస్లింలు కిట్లను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా నల్లారి బ్రదర్స్ మాటలాడుతూ విద్యార్థులు చదువుల్లో ముందు చూపుతో రాణించాలని చదువుకుంటే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ షాజహాన్, సెక్రటరీ మోహద్దీన్ భాష (బుజ్జు) సుహేల్, వర్కింగ్ సెక్రటరీ రిజ్వాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మురాషా వలి బాబా గ్రంధోత్సవం

చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర-మదనపల్లి: గుర్రంకొండ మండలం తరిగొండలో వెలసిన మురాష వలి బాబా దర్గా గ్రంధోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గ్రంధోత్సవ కార్యక్రమంలో పాల్గొని మురాషావలి బాబా దర్గా షరీఫ్ పై చాదర్ ను సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రంధోత్సవాన్ని చాందిని బండిలో పకీర్ల వాయిద్యాల మధ్య దర్గాకు చేరుకొని గ్రంధాన్ని హజరత్ మురషావలి బాబా దర్గా పై సమర్పించారు. కమిటీ సభ్యులు అక్కడికి విచ్చేసిన అతిధులైన లక్కా మురళికి శాలువతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నౌషాద్, రామాపురం సర్పంచ్ ప్రదీప్ ఎల్లుట్ల మురళి తరిగొండ అలీ, తరిగొండ చాంద్ బాషా, ఏసాన్ మాజీ సర్పంచ్ రెడ్డప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వైసీపీ రాష్ట్ర బీసీ కార్యవర్గంలో బసవరాజుకు చోటు

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ కార్యవర్గంలో వైసిపి సీనియర్ నాయకులు సమ్మెట బసవరాజు ను ఎన్నుకున్నారు. రాష్ట్ర బీసీ కార్యవర్గం లో బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇటీవల రాష్ట్ర కార్యవర్గ జాబితా వెల్లడించారు. ఇందులో ఈయనను బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. గత 25 ఏళ్లుగా వైఎస్ కుటుంబం వెంట ఉన్న ఆయన, పార్టీకి నమ్మకంగా సేవలు అందించారని వైసీపీ శ్రేణులు తెలిపాయి. ప్రస్తుతం ఆయన భార్య సమ్మెట వాణి 37వ డివిజన్ కార్పొరేటర్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర బీసీ కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష, కడప మేయర్ సురేష్ బాబు, కు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లేకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరుస్తానన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వైసీపీ నాయకులపై కార్యకర్తలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తోందని నిత్యం ప్రజలలో ఉంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు.

పి4 సర్వేకు ప్రజలు సహకరించాలి:ఎంపీడీవో

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పి4 సర్వేకి జమ్మలమడుగు మండల ప్రజలు సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఉన్నీసా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పి4 సర్వే ఈ నెల 20వ తేదీ నుండి మార్చి రెండవ తేదీ వరకు సచివాలయం సిబ్బంది నిర్వహి స్తారని తెలిపారు.నిరుపేదలైన ప్రజలకు సంఘంలో ఆర్థికంగా బాగా ఉన్న వ్యక్తుల నుండి ఆర్థిక మరియు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడమే పి4 సర్వే యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమాచారం ఇచ్చి సహకరించవ లసిందిగా ఆమె కోరారు.

వేణుగోపాల స్వామి ఆలయ హుండీ చోరీ

విశాలాంధ్ర - బద్వేలు : నియోజకవర్గ పరిధిలోని గోపవరం మండలం పెద్ద గోపవరంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వేణుగోపాల స్వామిహుండి దొంగలించారనీ గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం రాత్రి ఆలయ సమీపంలో వెనుక గోడ పై నుండి వచ్చి తలుపులు తెరిచి హుండి ఎత్తుకెళ్లి దేవాలయానికి సమీపంలో గల ముళ్లపొదల్లో గడ్డపార సహాయంతో హుండి పగలగొట్టి నగదు కాజేసి హుండి అక్కడే వదిలేశారు హుండి మూడు సంవత్సరాల నుంచి తెరవకపోవడంతో నగదు సుమారు ఒక లక్ష రూపాయలు మేరా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు

ఇద్దరు మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్: డిఎస్పీ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలంలోని గొరిగనూరు గ్రామానికి చెందిన మిద్దె రాముడు (30), పోరెడ్డి నాగేశ్వర్ రెడ్డి (42) అను ఇద్దరు మోటార్ సైకిల్ దొంగలను అరెస్టు చేసినట్లు జమ్మలమడుగు డిఎస్పి కే.వెంకటేశ్వర రావు తెలిపారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోరీ చేసిన ఏడు మోటార్ సైకిల్ లను రికవరీ చేశామన్నారు. రికవరీ చేసిన మోటార్ సైకిల్ ల విలువ సుమారు రూ.2,50,000 ఉంటుందన్నారు.మద్యం మరియు ఇతర దుర్వాసనలకు బానిసలై ఇద్దరు కలిసి జమ్మలమడుగు,తిరుపతి, రైల్వే కోడూరు మరియు పొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో మోటార్ సైకిల్ దొంగతనం చేసి వాటిని అమ్మడం జరుగుతుందని అన్నారు.అమ్మిన డబ్బులను వారి జల్సాలకు ఉపయోగించుకొనుటకు ఉంటున్నారని తెలిపారు. జమ్మలమడుగు మండలం దేవగుడి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పాత మోటార్ సైకిల్ దొంగలను అరెస్టు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు అర్బన్ సీఐ లింగప్ప, ఎస్సై రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : నియోజకవర్గంలోని గోపవరం మండలంగోపవరం గ్రామపంచాయతీ లోని పెద్ద గోపవరం చిన్న గోపవరం హరిజనవాడ గ్రామాల లో శనివారం ఉదయం పంచాయతీరాజ్ కమిషనర్ ఆదే శాల ప్రకారం గ్రామాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి గ్రీన్ అంబాసిడర్ల ద్వారా వారి ఇంటి దగ్గర చెత్తను తీసుకుని ఆ చెత్తను పొడి చెత్త తడి చెత్త ప్రమాదకరమైన చెత్త వేరువేరుగా సంచులలో కానీ బుట్టలలో గాని వేయించి వారికి చెత్త సేకరణ పై అవగాహన కల్పించి దాని వలన ఉపయోగాలు గురించి తెలియజేసి చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించి అక్కడ సెగ్రిగేషన్ చేయించి వర్మీ కంపోస్ట్ తయారు చేసి బాగా స్వామ్యంతో రైతులకు అందించి పంటలలో వచ్చే దిగుబడి గురించి తెలియజేయడమైనది ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ అధ్యక్షగ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ద్వాక్రా గ్రూపు లీడర్లు ఉపాధి హామీ కూలీలకు వివరించారు.

టిడిపితోనే మైనారిటీల అభివృద్ధి

మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ చాన్ బాషా

విశాలాంధ్ర-సుండుపల్లె: టిడిపి ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాన్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రంజాన్ కానుకగా మార్చి నెలలో ఇమామ్లకు, మోజోన్లకు,45 కోట్లు రూపాయలు ప్రభుత్వం ప్రకటించింది. ముస్లిం మైనార్టీల మత గురువులకు ఇమామ్లకు,10000 రూపాయలు.మోజోన్లకు 5000 రూపాయలుగా ప్రకటించింది.టి సుండపల్లి మండల మైనార్టీ నాయకుల తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞులు తెలిపారు. ముస్లింల అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని హర్షం వ్యక్తం చేశారు. మైనార్టీల సంక్షేమం ద్వారా రాష్ట్రంలో అనేకమందికి సబ్సిడీ లోన్లను బ్యాంకుల ద్వారా మంజూరు చేయించారని మైనార్టీలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర:-మదనపల్లె : మదనపల్లె వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు మణిపాల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఆదివారం పట్టణంలోని సొసైటీ కాలనీ, రామాలయం సమీపం లోని పీపల్ ట్రీ హైస్కూల్ నందు ఉచిత వైద్యశిబిరం నిర్వహి స్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు పొనగంటి అమరనాథ్ శనివారం తెలియజేశారు. ఈ వైద్య శిబిరానికి మణిపాల్ ఆసుపత్రిలోని ఎముకలు, కీళ్ల మార్పిడి నిపుణులు డాక్టర్ శివారెడ్డి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ హర్కన్హళ్లి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, జీర్ణాశయాంతర వైద్య నిపుణులు డాక్టర్ బాలాజీ లక్ష్మీ నారాయణ శెట్టి తదితరులు హాజరై వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వాసవి, వనిత క్లబ్ ప్రతినిధులు, సభ్యులు హాజరై వైద్యశిబిరాన్ని జయప్రదం చేయాలని కోరారు.

చెత్త సేకరణపై ముత్తులూరుపాడులో ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండలం భూమాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముత్తు లూరుపాడు గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి సందర్శించి చెత్త సేకరణపై ముత్తులూరుపాడు లో ప్రత్యేక డ్రైవ్నిర్వహించారు. అదేవిధంగా తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేసే విధానాన్ని ప్రాక్టికల్ గా గ్రామస్తులకు వివరిస్తూ చేసి చూపించారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించి తగు సూచనలను చేశారు.. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతిఇంటి నుంచి ప్రతిరోజు ఉదయాన్నే చెత్తను సేకరించవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూమాయపల్లి సర్పంచ్ కొంగాని వెంకటసుబ్బయ్య, మండల రిసోర్స్ పర్సన్ దేవేందర్ రెడ్డి, ఖాజీపేట పంచాయతీ సెక్రెటరీ రమణారెడ్డి,పంచాయతీ సెక్రెటరీ పి. శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి

విశాలాంధ్ర - కడప : 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి దర్గా స్వామి నెలకొల్పిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ భయ్యా రెడ్డి ఎంఈఓ 2 జయచంద్ర పేర్కొన్నారు. రామాపురం మండలంలోని నీలకంఠరావుపేట దర్గా స్వామిజీ ఆశ్రమంల ఆవరణంలో దర్గా స్వామి నెలకొల్పిన శ్రీ సద్గురు దర్గా సాయి విద్యా మందిర్ పాఠశాల 22వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు ఈ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల్లోని పేద ప్రజల చదువుకోవడం దర్గా స్వామి ఈ పాఠశాలను నెలకొల్పడం జరిగింది ఇక్కడ చదివేది పేద విద్యార్థులే అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి 100% ఫలితాలు సాధించి కార్పొరేట్ పాఠశాలల దీటుగా పేద విద్యార్థుల కోసం దర్గా స్వామి నెలకొల్పిన పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశం లో పాఠశాల కరస్పాండెంట్ సత్యమయ్య ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

వంట ఏజెన్సీ కార్మికుల ధర్నా విజయవంతం చేయండి

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేరీ

విశాలాంధ్ర-చెన్నూరు : ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజనం పథకం వంట ఏజెన్సీ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ సోమవారం ఉదయం కడప కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్. ఎం మేరీ పిలుపునిచ్చారు. చెన్నూరులో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని అలాగే మెనూ ప్రస్తుతం రేట్లకి అనుగుణంగా ప్రతి పిల్లవాడికి 30 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. సబ్సిడీతో కూడిన వంట గ్యాస్ సిలిండర్ ని ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి కార్మికునికి 5 లక్షలు ప్రమాద బీమా వర్తింపజేయాలని కోరారు. రిటైర్ అయిన తర్వాత అంగనవాడి కార్మికులకు ఇస్తున్నటువంటి రిటర్నింగ్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. తొలగించిన వంట ఏజెన్సీ కార్మికులందరినీ తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని కోరారు. మరికొన్ని సమస్యలపై పరిష్కారం కోరుతూ కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వంట ఏజెన్సీ కార్మికులందరూ పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వంట ఏజెన్సీ కార్మికులు లక్ష్మీపార్వతి శాంతి పలువురు వంట ఏజెన్సీలు పాల్గొన్నారు.

గంజాయి ముఠా ముగ్గురు అరెస్ట్

రూ. 2.5లక్షలు విలువచేసే 20 కిలోల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర- మదనపల్లె : గంజాయి ముఠా ముగ్గురిని శనివారం రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.2.5 లక్షల విలువ చేసే 20 కిలోల గంజాయిని పట్టుకున్నారు. శనివారం స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్యానాయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు వచ్చిన పక్కా సమాచారం మేరకు క్రైమ్ సీఐ చంద్రశేఖర్, రెండో పట్టణ సీఐ రామచంద్ర, రూరల్ సిఐ సత్యనారాయణ, క్రైమ్ సిబ్బంది తదితరులు గంజాయి సరఫరా రథారులపై డేగ కన్ను వేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మదనపల్లి పట్టణం చంద్రా కాలనీకి చెందిన భాగ్యమ్మ (31), ఆవుల శివమ్మ (24), ఆవుల అనిల్ (27)లు గంజాయి విక్రయిస్తూ పట్టుపడ్డారన్నారు. వీరి వద్ద నుంచి రూ.2.5 లక్షలు విలువ గల 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పలమనేరు, పుంగనూరు, పిటిఎం పోలీస్ స్టేషన్లో భాగ్యమ్మ పై గతంలో మూడు గంజాయి కేసులు కూడా నమోదయ్యాయని డీఎస్పీ తెలిపారు. వైజాగ్ నుంచి గంజాయిని తీసుకొస్తున్నట్లు నిందితులు తెలిపారన్నారు వీరిపై పీడీ యాక్టు నమోదు చేసేందుకు ఎస్పీకి సిఫారసు చెరస్తామని తెలిపారు. మదనపల్లె నియోజకవర్గం లో ఎక్కడైనా గంజాయి విక్రయాల జరుగుతుంటే తమకు సమాచారం అందించాలని, గంజాయిని నియంత్రించేందుకు పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మదనపల్లె పట్టణ, పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువత గంజాయికచెప్పారనిపద్దారన్నారు. గంజాయి సేవించినట్లు మాకు తెలిస్తే వారిని స్టేషన్ కు తీసుకొచ్చి వాసన పట్టి కూడా వారిపై బైండోవర్ చేసుకుని అవసరమైతే కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

అనాధ శవానికి అంతక్రియలు

విశాలాంధ్ర-సుండుపల్లి : మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేని వ్యక్తి తిరుగుతుండేవాడు. మతిస్థిమితం లేని వ్యక్తి శుక్రవారం రాత్రి చనిపోగా ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మానవతా భావంతో దగ్గరుండి అంత్యక్రియలు జరిపించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, వంశీ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ తో విద్యార్థులలో క్రమశిక్షణ సేవాభావం

విశాలాంధ్ర-సంబేపల్లె: స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ, సేవా భావం పెంపొందుతుందని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం పేర్కొన్నారు. స్కౌట్ ఉద్యమ పితామహుడు బాడెన్-పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకుని సంబేపల్లె హైస్కూల్లో శనివారం నిర్వహించిన వరల్డ్ థింకింగ్ డే (ప్రపంచ ఆలోచనా దినోత్సవం) వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కౌట్ అధికారులతో కలిసి బాడెన్-పావెల్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశంలోని ప్రజలు మంచి ఆలోచనలతో మెలుగుతారో ఆ దేశ భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు. మన ప్రపంచం-మన భవిష్యత్తు అనే నినాదంతో 2025 వరల్డ్ థింకింగ్ డేని జరుపుకుంటున్నామన్నారు. ప్రజలకు మంచి ఆలోచనల ప్రాముఖ్యతను తెలియజేయడానికి, పర్యావరణం, విద్య, లింగ సమానత్వం లాంటి సామాజిక అంశాలపై చర్చించేందుకు ఇటువంటి సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. యువతకు గల అధికారాలు, వారి బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, స్కౌట్ మాస్టర్ లు మార్ల ఓబుల్ రెడ్డి, మురళి నాయక్, షామీర్ భాష, గైడ్ కెప్టెన్ రాచూరి సుజాత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

మా స్థలాలను ఆక్రమించుకోవాలని చూస్తున్నారు

ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న బాధితులు

విశాలాంధ్ర-మదనపల్లె : చేనేత కార్మికులమైన మేము కొనుగోలు చేసిన స్థలాలను అధికార పార్టీ నాయకుడు కబ్జా చేసి ఆక్రమించు కోవాలని చూస్తున్నారంటూ బాధితులు శనివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మదనపల్లి పట్టణం బికెపల్లి సర్వేనెంబర్ 423-2 లెటర్ లో 2.20 ఎకరాల స్థలంలో 77 ప్లాట్లకు సంబంధించి 1997 నుండి రిజిస్ట్రేషన్ల కొనసాగుతున్నాయన్నారు.ఈ సంవత్సరం సదరు నాయకుడు తప్పుడు పత్రాలను సృష్టించి, తమ ప్లాట్లను చదును చేస్తూ కంచె ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని విన్నవించారు. లేనిపక్షంలో యువ మంత్రి నారా లోకేష్ బాబును కలిసి సమస్యను విన్నవిస్తామన్నారు. రూపాయి, రూపాయి కూడబెట్టుకుని లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన స్థలాలను ఇలా ఆక్రమించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మంచి చేయాల్సిన నాయకులు, అధికారులు ఇలా అక్రమాలకు పాల్పడుతుంటే సామాన్యులకు న్యాయం ఎక్కడ జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మదనపల్లె సబ్ రిజిస్ట్రారుని పిలిపించి ఆ సర్వే నంబరుకు సంబంధించి ప్లాట్లను హోల్డ్ లో పెట్టాలని సూచించారు.

జర్నలిస్టుల పట్ల పోలీసులు నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

అడిషనల్ ఎస్పీని కోరిన రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర -రాజంపేట: ప్రజలకు అందించే సమాచారాన్ని చేరవేసే సందర్భంలో జర్నలిస్టుల పట్ల పోలీసులు నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి మందా శివయ్య కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్నటువంటి జర్నలిస్టులకు పోలీసులు సకాలంలో సమాచారం అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అడిషనల్ ఎస్పీ మనోజ్ కుమార్ హెగ్డే స్పందించి పాత్రికేయులకు సహకరించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. స్టేషన్ లో పని చేసే కానిస్టేబుల్ సైతం వార్తకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కొందరు ఎన్నో ఏళ్లగా స్టేషన్ లో ఫెవికాల్ వీరుల్లాగా అతుక్కుపోయి, తమకు రాజకీయ నేతల అండ ఉందని జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తూ విర్ర వీగుతున్నారన్నారు. ఇప్పటికైనా అడిషనల్ ఎస్ పి ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసులు సహకరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఓలేటి సాంబశివ నాయుడు, ఓబులేష్, కోశాధికారి సునీల్, సహాయ కార్యదర్శి ఉదయగిరి కళ్యాణ్, కార్యవర్గ సభ్యులు సి.నరసింహ, మధుసూదన్, చామంచి వెంకటసుబ్బయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి:డిపివో

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతి ఒక్కరూ తమ నివాసాలతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి రాజ్యలక్ష్మి అన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని చెన్నూరు, రామనపల్లె, కొండపేట గ్రామాలలో ఈ ఓ పి ఆర్ డి సురేష్ బాబు తో కలిసి పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళ ముందు ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. పారిశుధ్యం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించినట్లయితే పరిపూర్ణమైన ఆరోగ్యవంతంగా జీవించవచ్చని ఆమె అన్నారు. ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి చీపురు పట్టి వీధులలోని చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. అనంతరం మూడు గ్రామాల్లోని వర్మీ కంపోస్ట్ ఎరువుల కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గురువేశ్వరరావు, జగదీశ్వర్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, హరిత రాయబారులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన సంపత్‌కుమార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాల మహాసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూడెంచెరువు సంపత్‌కుమార్ మరియు చంటన్నలు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్‌కుమార్‌ను కలిసి ఎస్సీ కార్పొరేషన్ లోన్‌ల గురించి మరియు పలు సమస్యలపై చర్చించారు. ఖచ్చితంగా అర్హులను గుర్తించి వాళ్లకు న్యాయం చేయాలని కోరారు. అలాగే స్టేట్‌లో ఉన్నటువంటి ఎస్సీ కార్పొరేషన్ వెంటనే లోన్ల నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి 26జిల్లాలకు సంబంధించి నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలని కోరారు. జిల్లాల వారీగా సబ్సిడీ రుణాలు ముందున్న దాని కంటే ఎక్కువ శాతం పెంచాలన్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఖచ్చితంగా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఏపీలో ఉన్నటువంటి 26జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ సామాజికవర్గం పరిధిలో ఉన్నటువంటి ప్రజలు నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఈ సబ్సిడీ రుణాలను ఆన్‌లైన్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఆప్కాస్ సంస్థను రద్దు చేసే

రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ఉద్యోగ భద్రత కోసం పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేయాలని మున్సిపల్ చైర్మన్ కు వినతి

విశాలాంధ్ర - బద్వేలు : పొరుగు సేవల కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని తదితర సమస్యల పరిష్కారానికై బద్వేల్ పురపాలక సంఘ పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతూ శనివారం మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ వార్డు కౌన్సిలర్లకు వినతి పత్రాలు బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు మాట్లాడుతూ.... ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, ఆప్కాస్‌ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని,ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని, పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని,కానీ ఫిబ్రవరి ఆరో తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశం అందుకు భరోసా ఇవ్వకపోగా ఆప్కాస్ సంస్థను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతుందనే ప్రచారం జరగటం తీవ్ర విచారకరమని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి -సమాన వేతనం,శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయుటకు పాలకవర్గ సమావేశం నందు తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని చైర్మన్, వైస్ చైర్మన్ మరియు వార్డు కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, సహాయ కార్యదర్శి నాగరపు సత్యరాజు, కోశాధికారి కాలువ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చైర్మన్ రూపానందరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి బాపట్ల నియోజకవర్గంలోని వేదుళ్లపల్లి స్టువర్టుపురం ప్రాంతాలలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం ఓటర్లకు కరపత్రాలు అందజేస్తూ పట్టభద్రులలో చైతన్యం తెచ్చారు. అభ్యర్థుల ఇద్దరికీ విద్యా వ్యవస్థలపై,రాజకీయ పరిణాలపై పూర్తి పట్టు ఉందని ఓటర్లలో అవగాహన పెంచారు.

డీజీపీని కలిసిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-పీలేరు:రాష్ట్ర నూతన డీజీపీని హరీష్ కుమార్ గుప్తా ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణలు కలిశారు. రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాని మంగళగిరిలో డీజీపీ కార్యాలయంలో ఆయన ఛాంబర్ లో కలసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై జరుగుతున్న అలసత్వం పే విన్నవించారు.అనంతరం పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణలు పలు సమస్యలను డిజిపి కి తెలియజేశారు. అందులో ప్రధానంగా అన్నమయ్య జిల్లా పరిధిలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల ను త్వరగా నిష్పక్షపాతంగా విచారణ వేగవంతం చేసి త్వరగా చార్జ్ షీట్ వెయ్యమని సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి సంబంధిత అట్రాసిటీ కేసుల బాధితులకు సత్వర న్యాయం చేయాలనికోరామని, ఇందుకు డిజిపి సానుకూలంగా స్పందించారాని వారు తెలిపారు.

ఆకేపాడులో తీగ లాగితే.. డొంక కదులుతోంది

ఆక్రమణ భూములపై ప్రభుత్వం కొరడా..

వైఎస్ఆర్సిపి నేతల గుండెల్లో మొదలైన గుబులు

జెసి కోర్టుకు హాజరైన ఆకేపాటి లాయర్, రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - రాజంపేట: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆక్రమణ భూములపై కొరడా రుళిపిస్తుంది. అందులో భాగంగానే గత వైసిపి ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై వేట మొదలుపెట్టారు. అందులో భాగంగానే వైకాపా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రభుత్వ, అటవీ భూములను ఆక్రమించి ఆకే పాటి ఎస్టేట్ గా నామకరణం చేసి ఒక పెద్ద ముఖద్వారం ఏర్పాటు చేశారని రాజంపేట ప్రాంతంలోని టిడిపి నాయకులు నేరుగా సీఎం చంద్రబాబు నాయుడుకి ఫిర్యాదు చేశారు. ఈ విషయం పత్రికల్లో రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకేపాటి ఎస్టేట్ ఆక్రమణల పై వెంటనే విచారణ చేపట్టి త్వరితగతిన ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములను, అటవీశాఖ భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వెంటనే ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు, మరదలకి నోటీసులు జారీ చేసి శనివారం రాయచోటిలోని జెసి కోర్టులో భూముల ఆధారాలతో హాజరుకావాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యుల తరఫున ఒక న్యాయవాది జెసికోర్టుకు హాజరయ్యారు. అదేవిధంగా రాజంపేట తాసిల్దార్ పీరు మున్ని, మందపల్లి విఆర్ఓ రేణుక, ఇతర రెవెన్యూ అధికారులు ఆకేపాటి ఎస్టేట్ కు సంబంధించిన రికార్డులను, మందపల్లి, ఆకెపాడు, శేషమాంపురం పంచాయతీలకు సంబంధించిన రికార్డులను తీసుకొని హుటాహుటిన రాయచోటి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అక్కడ జెసి కోర్టులో హాజర య్యారు. అయితే జెసి కోర్టులో ఆకేపాటి ఎస్టేట్ పై ఎమ్మెల్యే అవ ర్నాథ్ రెడ్డి తరపున హాజరైన న్యాయవాది తీసుకెళ్లిన భూముల వివరాలు, రెవెన్యూ రికార్డులకు ట్యాలీ అవుతాయా లేదా అనే విషయం ఉత్కంఠ గా మారింది. ఒకవేళ వారు తీసుకెళ్లిన ఆధారాలు రెవెన్యూ రికార్డులతో సరిపోకపోతే శుక్రవారం రాజంపేటలో సబ్ కలెక్టర్ షాపింగ్ కాంప్లెక్స్ ను కూల్చిన విధంగానే ఆకేపాటి ఎస్టేట్ లో ఆక్రమణలను కూల్చుతారా? లేక వదిలేస్తారా? అని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. ఆకేపాటి ఎస్టేట్ ఆక్రమణలపై స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీయడంతో ఏం జరుగుతుందోనని రాజంపేట నియోజకవర్గ ప్రజలతోపాటు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలలోని నేతలు, ప్రముఖులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.